విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

విజేతలకుబ హుమతులుఅం దజేస్తున్నఅధి కారులు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22 : చదువుతోపాటు క్రీడలల్లోనూ రాణించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహక అధికారి ఉష, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్‌లాల్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల బాలబాలికల జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే బాలికలు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. అనంతరం జెడ్పీ సీఈవో ఉష, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి శ్రీధర్‌జీ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాంజీ, ఎంపీడీవో కరుణశ్రీ పాల్గొన్నారు.

నేడు రంగనాయకస్వామి ఉత్తర ద్వార దర్శనం

శ్రీపురంలో ముస్తాబైనర ంగనాయకస్వామి ఆలయం

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22 : మండలంలోని శ్రీపురంలో వెలిసిన రంగనాయకస్వా ఆలయంలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం కానున్నారు. ధనుర్మాస ఉత్సవాలు జనవరి 15వ తేదీ వరకు కొనసాగనున్నట్లు ఆలయకమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారు ఉత్తర ద్వారా దర్శనం కానున్నారని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లుతెలి పారు.

ఆలయానికి సామగ్రి వితరణ

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 22 : పట్టణంలోని లింగాల రోడ్డులో గల వేంకటేశ్వర స్వామి ఆలయానికి సామగ్రిని అందజేసినట్లు కౌన్సిలర్ గోపిశెట్టి శివ తెలిపారు. శుక్రవారం అచ్చంపేట పట్టణానికి చెందిన భృంగి జ్యోతి, రాజశేఖర్ రూ.25వేల విలువ చేసే డోళ్లు, గంట అందజేశారన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, పురోహితుడు ప్రసాద్ దాతను సన్మానించారు.

ఏకాదశికి ఆలయాలు ముస్తాబు

బల్మూరు, డిసెంబర్ 22 : వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలంలోని వైష్ణవ ఆలయలను శుక్రవారం నిర్వాహకులు వైభవంగా ముస్తాబు చేశారు. శనివారం ఏకాదశిని పురస్కరించుకొని మండలంలోని బాణాల అనందగిరి లక్ష్మీవేంకటేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి, రామాలయంలో ఏర్పాట్లు చేశారు.

ధనుర్మాస పూజలు

రామమందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

కొల్లాపూర్, డిసెంబర్ 22 : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఆలయాల్లో భక్తులు శుక్రవారం తెల్లవారుజామునుంచే భక్తిపాటలతో కీర్తనలు చేశారు. పట్టణంలోని రామమందిరం, మాధవ స్వామి ఆలయం, బండయ్యగుట్ట వేంకటేశ్వరస్వామి ఆలయం లోనూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆయా ఆలయాల్లో అర్చకులు రాఘవేంద్రశర్మ,సు బ్బరామయ్య శర్మ పూజలు నిర్వహించారు.

డ్రమ్‌సీడర్‌తో వరిసాగుపై అవగాహన

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 22 : డ్రమ్‌సీడర్‌తో వరి విత్తే పద్ధతిపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయాధికారి కృష్ణయ్య తెలిపారు. మండలంలోని పల్కపల్లి శివారులో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో లక్ష్మణ్‌సింగ్, రైతులు చుక్కారెడ్డి, సుధాకర్‌రెడ్డి, విష్ణు పాల్గొన్నారు.

జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన వాయిదా

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22 : జనవరి 18,19, 20 తేదీల్లో జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్‌సీఆర్‌టీ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈనెలాఖరులో నిర్వహించనున్న జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని పాఠశాలల హెచ్‌ఎంలు గమనించి జనవరిలో నిర్వహించబోయే విద్యా వైజ్ఞానికప్రద ర్శనకు సిద్ధంగాఉ ండాలన్నారు.

రైతులకు ఇబ్బందులు రానీయొద్దు

పత్తి కొనుగోలు కేంద్రాన్నిస ందర్శించినకలె క్టర్‌ఉ దయ్‌కుమార్

- కలెక్టర్ ఉదయ్‌కుమార్
- పత్తి కొనుగోలు కేంద్రం, జిన్నింగ్ రైస్‌మిల్లు, మార్కెట్‌యార్డుల తనిఖీ

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22 : రైతులకు ఇబ్బందులు లేకుండా వరి, పత్తి కొనుగోలు చేయాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని గగ్గలపల్లి శ్రీకృష్ణ జిన్నింగ్ రైస్‌మిల్లును పరిశీలించి నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో వరి, పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా శ్రీకృష్ణ జిన్నింగ్ పత్తిమిల్లులో పత్తి కొనుగోలుపై రైతులు, అధికారులతో మాట్లాడారు. పత్తి రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పత్తిని పండించే రైతులకు ఆధార్‌ను బ్యాంకు లింకేజీ చేసుకునేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. పత్తిమిల్లులో పనిముట్ల పనితీరు, సదుపాయాలను చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2023-24 సంవత్సరానికి జిల్లాలో సాగుచేసిన పత్తి దిగుబడులను అంచనావేసి కనీస మద్దతు ధర రూ.7,020గా నిర్ణయించబడిందన్నారు. జిల్లాలో 16 సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఇప్పటి వరకు 501 మంది రైతులతో 18,224.17 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేసినట్లు వివరించారు. రూ.67లక్షల 51వేలను రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని మార్కెటింగ్, సీసీఐ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సహకార సంఘం ఆధ్వర్యంలో 176 కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ ద్వారా 24 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 4,063 మంది రైతులతో 26,991 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రూ.15కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చూడడం జరిగిందన్నారు. డబ్బులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సీతారామారావు, మార్కెటింగ్ ఏడీ బాలామణి, సీసీఐ అధికారి ఫి రోజ్, డీసీవో పత్యనాయక్, డీఎస్‌వో స్వామికుమార్, సివిల్ సప్లయ్ డీఎం బాలరాజు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించాలి..

రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ తాసీల్దార్లు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ధరణి, రిజిస్ట్రేషన్లు, భూసేకరణ, రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. రెవెన్యూ సంబంధ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ధరణి, టీఎం-33 ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో పెండింగ్ ఉన్న వాటిని యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. జీఎల్‌ఎం సక్సేషన్, మ్యుటేషన్ల దరఖాస్తుల ఫైళ్లు వెంటనే అందించాలన్నారు. భూముల సర్వే, విచారణలు త్వరితగతిన పూర్తి చేసి అర్హులకు పట్టాల జారీకి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. కోర్టు కేసుల విషయంలో బైండోవర్, డైరెక్షన్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధరణి సమస్యలను తాసీల్దార్లు పరిష్కరించకుండా కలెక్టరేట్‌కు పంపించడంపై అసహనం వ్యక్తం చేశారు. పోలీస్ ఉద్యోగాల దరఖాస్తులో భాగంగా స్థానికత, కుల, ఆదాయ, ఇతరాత్ర ధ్రువపత్రాల జారీలో అలసత్వం ప్రదర్శించరాదని అధికారులను హెచ్చరించారు. అంతకుముందు ధరణి ఫిర్యాదుల పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు రాంరెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

అధికారుల పనితీరు అభినందనీయం..

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22: అసెంబ్లీ సాధారణ ఎన్నికలను విజయవంతం చేసిన అధికారుల పనితీరుపై కలెక్టర్ ఉదయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. 2024లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను కూడా చాలెంజ్‌గా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్ సమీపంలోని వంశీ కన్వెన్షన్ గార్డెన్‌లో కలెక్టర్ అధికారులకు గెట్ టు గెదర్ సమావేశం నిర్వహించి ఎన్నికల విజయోత్సవ సభను నిర్వహించారు. రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. సమావేశంలో ఎస్పీ వైభవ్ గైక్వాడ్, అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, ఏవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

హార్టికల్చర్ కళాశాల మోజర్లకు తరలింపు

హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల కొనసాగిన ఆర్‌ఐడీ హైస్కూల్ భవనం

- విద్యార్థులు తక్కువున్నారని చెబుతున్న అధికారులు
- కళాశాల తరలింపుపై విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన

కొల్లాపూర్, డిసెంబర్ 22 : ఈ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టికిలో పెట్టుకొని కేసీఆర్ ప్రభుత్వంలో మూడు నెలల కిందట మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కొల్లాపూర్ పట్టణానికి హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయించారు. పట్టణంలోని రాణి ఇందిరాదేవి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని కొన్ని గదుల్లో ఈ ఏడాది సెప్టెంబర్ 12వ తేదీన తరగతులను ప్రారంభించారు. అకాడమిక్ సంవత్సరం ప్రారంభమైన మూడు నెలలు దాటిన తర్వాత కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను అధికారులు చేపట్టారు. అప్పటికే పదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు వివిధ విద్యాసంస్థల్లో ప్రవేశం పొందారు. ఈ నేపథ్యంలో కొల్లాపూర్ హార్టికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలో మొత్తం ఎనిమిది మంది విద్యార్థులే ప్రవేశం పొందారు. విద్యార్థులకు తరగతులు ప్రారంభమై మూడు నెలలు దాటాక రాష్ట్రంలో ప్రభుత్వం మారిన కారణంగా విద్యార్థులకు సరిపోను తరగతి గదులు, భవనం, ల్యాబ్‌లేటరీలు లేవన్న సాకుతో వనపర్తి జిల్లా కొత్తకోట మండలం మోజర్ల యూజీ కాలేజీలోకి శుక్రవారం మధ్యాహ్నం ఫర్నీచర్‌ను అధికారులు తరలించారు. ప్రస్తుతం ఈ కాలేజీలో విద్యాభోదన చేస్తున్న 8మంది విద్యార్థులకు తాత్కాలిక తరగతులు, భవనం ఉన్నప్పటికీ కావాలనే కుట్రతోనే మోజర్లకు కళాశాలను తరలించారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యను బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి.శేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తారాసింగ్, ఏబీవీపీ నాయకుడు శివకృష్ణ ఖండించారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఈ కళాశాలను మోజర్లకు తరలించారని ఆయా విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. అలాగే 2017లో వీపనగండ్ల మండల కేంద్రం నుంచి వసతులు లేవన్న కారణంగా ఎస్సీ గురుకుల పాఠశాలను కొత్తకోటకు అధికారులు తరలించారు.

తాత్కాలికంగానే కళాశాల తరలింపు..

కొల్లాపూర్‌లో హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలకు సరిపోను భవనం, తరగతి గదులు, ల్యాబ్ లేటరీ వసతులు లేని కారణంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కొత్తకోట మండలం మోజర్లకు తాత్కాలికంగా తరలించాం. కొల్లాపూర్‌లో భవనం, వసతులు ఏర్పాటైన తర్వాత తిరిగి ఇక్కడే కళాశాలను కొనసాగిస్తాం.

- రాజశేఖర్, హార్టికల్చర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

ఎస్పీ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22 : రోడ్డు ప్రమాదాలు జరగకుండా 2024 నూతన సంవత్సరంలో చర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పేర్కొన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ ఏరియాలో స్పెషల్ డ్రైవ్ పెట్టి వెహికల్ చెకింగ్ చేస్తామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అతివేగాన్ని అదుపుచేయడం కోసం స్పీడ్ గన్‌లను కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, సగం నెంబర్ ఉన్న వాహనాలను గుర్తించి సీజ్ చేసి యాజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు.

భక్తిశ్రద్ధలతో వెంకన్న కల్యాణం

కల్యాణంని ర్వహిస్తున్నఅర్చకులు

బిజినేపల్లి, డిసెంబర్ 22 : మండలంలోని పాలెంలో అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వెంకన్న కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లోక కల్యాణార్థం ఐశ్వర్య అభివృద్ధికి వేంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని ప్రతి కుటుంబం జరిపించాలని ఆలయ ప్రధాన అర్చకుడు రామానుజచార్యులు అన్నారు. దశమి అతిథి సందర్భంగా శాస్త్రోక్తంగా అలివేలుమంగ సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. యజ్ఞోపవీత ధారణ, కంకణధారణ, జిలకర బెల్లం ధారణ, వస్త్రధారణ, కల్యాణోత్సవం, తలంబ్రాలు క్రతువులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సురేందర్, అర్చకులు జయంత్, శుక్లా, చక్రపాణి, ఆలయ సిబ్బంది శివకుమార్, బాబయ్య, భక్తులు పాల్గొన్నారు.

24న లక్ష్మీనారాయణస్వామి కల్యాణం

పెంట్లవెల్లి, డిసెంబర్ 22 : మండల కేంద్రం సమీపంలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో ఈనెల 24వ తేదీ (ఆదివారం) లక్ష్మీనారాయణస్వామి కల్యాణమహోత్సవం నిర్వహించనున్నట్లు తొగట వీరక్షత్రీయ సంఘం మండలాధ్యక్షుడు కొప్పుల బాల్‌నారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 6గంటలకు కలశపూజ, గణపతిపూజ, అభిషేకమహోత్సవం, 11:30 గంటలకు లక్ష్మీనారాయణస్వామి కల్యాణం, మహా మంగళ హారతి, మంత్రపుష్పం, ఆశీర్వచనం, అన్నదానం ఉంటుందన్నారు. సాయంత్రం 6గంటలకు లక్ష్మీనారాయణస్వామి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. స్వామివారి కల్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

క్రిస్మస్ కానుకలపం పిణీ

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22 : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలో క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, ఆర్డీవో రాంరెడ్డి క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రైస్తవ మతపెద్దలు పాల్‌రాజ్, క్రిస్టఫర్, విజయ్‌కుమార్, శామ్యూల్, శీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో డిపోలో సెమీ క్రిస్మస్

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 22 : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఆర్.కుమార్, సంపత్‌కుమార్ క్రీస్తు పుట్టుక గురించి వివరించారు. అనంతరం డిపో మేనేజర్ దేవరాజ్ కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అనంతరం సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు నారాయణ, శ్రీనివాస్, బాలస్వామి, లివింగ్‌స్టన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు క్రిస్మస్ కానుకల పంపిణీ

కొల్లాపూర్, డిసెంబర్ 22 : క్రిస్మస్ సందర్భంగా శనివారం ఉదయం 11గంటలకు పట్టణంలోని ఎస్ఎం గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు క్రిస్మస్ కానుకలను అందించనున్నట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి నాగరాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కోడేరు, పాన్‌గల్, వీపనగండ్ల, చిన్నంబావి, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, పెంట్లవెల్లి మండలాల పరిధిలోని క్రైస్తవులు, చర్చి పాస్టర్లు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

కేక్‌కట్‌చేస్తున్న పాస్టర్లు,అధి కారులు

గణిత పితామహుడు రామానుజన్

నాగర్‌కర్నూల్‌లో రామానుజన్‌చి త్రపటానికిని వాళులర్పిస్తున్న అధ్యాపకులు,వి ద్యార్థులు

నాగర్‌కర్నూల్‌టౌన్, డిసెంబర్ 22 : గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ సేవలు మరువలేనివని ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ అన్నారు. పట్టణంలోని నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షేక్‌ఖాజాబీ, అధ్యాపకులు వనిత, రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 22 : మండలంలోని మార్చాల, తాండ్ర, తోటపల్లి, ఎల్లికల్, రఘుపతిపేట గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటు వీబీస్, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, డిసెంబర్ 22 : పట్టణంలోని ఎస్సీ-ఏ బాలుర వసతి గృహంలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి వార్డెన్ సత్యనారాయణ యాదవ్ విద్యార్థులతో కలిసి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, డిసెంబర్ 22 : రామానుజన్ గణితంలో గొప్పమేధావని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

అమ్రాబాద్ మండలంలో..

అమ్రాబాద్, డిసెంబర్ 22 : జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఎంఈవో బాలకిషన్ అభినందించారు.

తాడూరు మండలంలో..

తాడూరు, డిసెంబర్ 22 : మండలంలోని ఇంద్రకల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్సై రామన్‌గౌడ్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

తెలకపల్లి మండలంలో..

తెలకపల్లి, డిసెంబర్ 22 : మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజమహేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రకాశ్‌రెడ్డి, అధ్యాపకులు ఉమాపతిరెడ్డి, జ్యోతి తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 22 : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి హెచ్‌ఎం మద్దిలేటి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, డిసెంబర్ 22 : మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం రామానూంజన్ జయంతి సందర్భంగా ఆయని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 22 : మండలంలోని ఎల్లికట్ట గ్రామంలో తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి చంద్రయ్యగౌడ్ (60) మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లికట్టకు చెందిన చంద్రయ్యగౌడ్ కల్లుగీత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం తాటిచెట్టుపైకి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై రమేశ్ తెలిపారు.

బస్సునుంచి కిందపడి వ్యక్తి మృతి

చారకొండ, డిసెంబర్ 22 : ఆర్టీసీ బస్సు నుంచి దిగుతూ ప్రమాదవశాత్తు కిందపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని మర్రిపల్లిలో గురువారం రాత్రి చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. మర్రిపల్లికి చెందిన గండికోట అంజయ్య (59) దేవరకొండకు వెళ్లి తిరిగి కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసీబస్సులో ఇంటికి వస్తుండగా బస్సుదిగే క్రమంలో కిందపడి తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికలు కల్వకుర్తి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుర్లున్నారు. మృతుడి కుమారుడు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి తెలిపారు. దవాఖానలో అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అంజయ్య భౌతికాయం వద్ద నివాళులర్పించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొల్లాపూర్, డిసెంబర్ 22 : పట్టణానికి చెందిన ఏటిగడ్డ కృష్ణదాస్ మృతిచెందగా, శుక్రవారం బీఆర్ఎస్ నాయకుడు, ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు శ్రీనివాసులు సంతాపం తెలిపారు. మృతదేహానికి నివాళుల ర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలి

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 22 : కలెక్టర్‌ఉదయ్‌కుమార్‌ను శుక్రవారం పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిని అందించారు. మండలంలోని పంజుగుల సర్పంచ్ పద్మపై గ్రామానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు కక్షసాధింపుతో ఆరోపణలు చేసి ఆమె విధుల నుంచి తప్పించారని తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతిని అందజేశారు. విషయంపై కలెక్టర్ స్పందిస్తూ న్యాయం చేస్తానని హామి ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఇదిలా ఉండగా సర్పంచ్ హైకోర్టులో పిటీషన్ వేయగా సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ తీర్పునిచ్చినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ ఎంపీపీ గోవర్ధన్ పంజుగుల సర్పంచ్ పద్మ, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు జంగయ్య నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఊర్కొండ, డిసెంబర్ 22 : మండలంలోని ఇప్పపహాడ్‌లో గత కొద్దికాలంగా నెల్లికుదురు నరసమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకొని సర్పంచ్ వనజ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రూ.5వేలు ఆర్థికసాయం అందజేశా రు. జయరాములు, నారాయణ, సురేందర్‌రెడ్డి, బుచ్చయ్య, దుబ్బ రాములు, శ్రీశైలం, బాలస్వామి పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మాణాన్